క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో ఏకాదశ దీక్షలు



మాలధారణ చేయిస్తున్న అర్చకులు

ఆసిఫాబాద్‌అర్బన్‌: పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్‌ హనుమాన్‌ ఆలయంలో 100 మంది హనుమాన్‌ భక్తులు ఏకాదశ దీక్షలు ప్రారంభించారు. అర్చకుడు ఒజ్జల శిరీష్‌శర్మ స్వామివారికి గణపతిపూజ, నవగ్రహపూజ, అభిషేకం, అష్టోత్తర శతనామావళి, మాలధారణ చేయించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పిన్నా వివేక్‌, శ్రీనివాస్‌, మధు, తేజ, నారాయణమూర్తి, సుధాకర్‌, గణపతి, లక్ష్మణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా యువజన కాంగ్రెస్‌ ఆవిర్భావ దినోత్సవం



కేక్‌ కట్‌ చేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్‌: భారతీయ యువజన కాంగ్రెస్‌ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మెల్సీ దండె విఠల్‌ నివాసంలో యువజన కాంగ్రెస్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్స వెంకటేశ్‌ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ 65 ఏళ్ల జాతీయ కాంగ్రెస్‌ పార్టీ ప్రవేశపెడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయడంలో, కాంగ్రెస్‌ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్‌ కార్యకర్తలు ప్రధానపాత్ర పోషిస్తున్నారన్నారు. అనంతరం కేక్‌ కట్‌ చేసి సంబరాలు జరుపుకున్నారు. యువజన కాంగ్రెస్‌ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు యూసుఫ్‌, సిర్పూర్‌ మండల అధ్యక్షుడు తరుణ్‌, కాగజ్‌నగర్‌ మండల నాయకులు మధుకర్‌, ఎన్నం శ్రీకాంత్‌, అఖిల్‌, మహేశ్‌, శ్రీకాంత్‌, కాంగ్రెస్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్‌: జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మీరాజం ఒక ప్రకటనలో తెలిపారు. నెలవారీ మరమ్మతులో భాగంగా విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతుబీమా సద్వినియోగం చేసుకోవాలి

సాత్నాల: రైతుబీమా సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అశ్రఫ్‌ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు విడుదల చేసిందని, కొత్తగా పాస్‌ బుక్‌ పొందిన రైతులు ఈనెల 13 లోపు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. 1996 నుంచి 2007 మధ్య జన్మించిన రైతులు మాత్రమే అర్హులు అని తెలిపారు. ఆధార్‌కార్డు వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

సెల్ఫీ విత్‌ రాఖీ

జిల్లాలో అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ములు రాఖీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎందరో పాఠకులు రాఖీలు కట్టుకొని సెల్ఫీ ఫొటోలను 'సాక్షి'కి వాట్సాప్‌ ద్వారా పంపించారు. అందులో ఉత్తమమైన కొన్నింటిని ప్రచురిస్తున్నాం.



నిత్యశ్రీ, యువాన్‌, యతిన్‌ గ్రామం బాలాజీఅనుకోడ, మండలం చింతలమానెపల్లి



సర్పం రాహుల్‌, కెరమెరి



హర్షిత, వెంకటేశ్‌, తిరుమలేశ్‌, గ్రామం బారెగూడ, మండలం చింతలమానెపల్లి



రోహిమ, అభిరామ్‌, గ్రామం భట్టుపల్లి, మండలం కాగజ్‌నగర్‌



భీంకరి నారాయణ, గ్రామం కర్జవెల్లి, మండలం చింతలమానెపల్లి



మద్దెర్ల రాజేశ్వర్‌, సతీశ్‌, గోరింట్ల స్వాతి, కాగజ్‌నగర్‌



లింగన్న, పద్మ, రవీందర్‌, కోమల, ఉదయ్‌, వర్షిణి, గ్రామం అగర్గూడ, మండలం పెంచికల్‌పేట్‌



బింద్య చవారియా, కాగజ్‌నగర్‌

ఘనంగా రక్షా బంధన్‌



కాగజ్‌నగర్‌టౌన్‌: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క



ఆసిఫాబాద్‌రూరల్‌: రాఖీ కడుతున్న అక్క



ఆసిఫాబాద్‌: శిశుమందిర్‌లో వేడుకలు



కౌటాల: చెల్లీ దీవించు..

• జిల్లాలో రాఖీ వేడుకలు

ఆసిఫాబాద్‌రూరల్‌: అక్కా తమ్ముళ్లు.. అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ. జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. సోదరీమణులకు తాము ఎల్లప్పుడు తోడుగా ఉంటామని సోదరులు శుభాకాంక్షలతో తెలియజేశారు. ఆశీర్వాదం తీసుకున్నారు.

దహెగాం: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్‌. రక్షాబంధన్‌ పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఇతర గ్రామాల్లో, పట్టణాల్లో ఉంటున్న చెల్లెళ్లు, అక్కలు అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టడానికి సొంత గ్రామాలకు చేరుకున్నారు. స్థానిక కేజీబీవీలో ఎస్సై విక్రమ్‌ ఆధ్వర్యంలో రక్షాబంధన్‌ వేడుకలు నిర్వహించారు.

పెంచికల్‌పేట్‌: పెంచికల్‌పేట్‌ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోదర, సోదరీమణుల అప్యాయత అనురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని చాటారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాఖీ దుకాణాల వద్ద మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి రాఖీలు కొనుగోలు చేశారు. పెంచికల్‌పేట్‌ కేజీబీవీలో జరిగిన రాఖీ పండుగలో కాగజ్‌నగర్‌ రూరల్‌ సీఐ కుమారస్వామి, ఎస్సై అనిల్‌కుమార్‌ పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని వివిధ గ్రామాల్లో రక్షా బంధన్‌ ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో అక్కాచెల్లెల్లు, తమ అన్నదమ్ముళ్ల చేతికి రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. సుదూర ప్రాంతాలకు చెందిన అక్కాచెల్లెళ్లు తమ పుట్టింటికి చేరుకొని అన్నదమ్ముళ్లకు రాఖీలు కట్టారు.

కాగజ్‌నగర్‌టౌన్‌: సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్‌ వేడుకలను శనివారం కాగజ్‌నగర్‌ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కలు, చెల్లెళ్లు, తమ అన్నలు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఆశీర్వదించారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు.

ఆసిఫాబాద్‌: రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లోని ఆడపడచులు జిల్లా కేంద్రానికి చేరుకొని తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమను చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని జిల్లాలో బస్సులు ఆడపడచులతో కిటకిటలాడాయి. ఎమ్మెల్యే కోవ లక్ష్మి తన నివాసంలో రక్షాబంధన్‌ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

శిశుమందిర్‌లో..

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో రక్షా బంధన్‌ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకున్నారు. ఆచార్యులు శ్రీరాం సత్యనారాయణ, గుండేటి కోటేశ్వర్‌ రావు, మధూకర్‌, శ్రీనివాస్‌, రమేశ్‌, సంతోష్‌, కృపాల్‌, రాము తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్‌(టి): రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలు శనివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టారు.

బెజ్జూర్‌: మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా దూర ప్రాంతాల నుంచి అక్కాచెల్లెలు, అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టారు. ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చింతలమానెపల్లి: మండలంలో శనివారం రక్షాబంధన్‌ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో పండుగ సందర్భంగా ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేయగా రాఖీల కొనుగోళ్లతో సందడి నెలకొంది. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడానికి దూర ప్రాంతాల నుంచి అక్కాచెల్లెళ్ల రాకపోకలు సాగించడంతో బస్సులు, వాహనాలలో రద్దీ కనిపించింది. చిన్నారులు రాఖీ పండుగ సందర్భంగా కానుకలు, మిఠాయిలు అందిస్తూ సంతోషంగా పండుగ జరుపుకున్నారు. పెద్దల ఆశీర్వాదాలు, చిన్నారుల కోలాహలంతో రాఖీ పండుగ ప్రత్యేకత చాటుకుంది.

రెబ్బెన: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకైన రాఖీ పండగను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కా, చెల్లెళ్లకు అన్నాదమ్ముళ్లు కానుకలు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. స్వీట్లు తినిపించారు. గోలేటి సీహెచ్‌పీలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు రాఖీ పండుగ పురస్కరించుకుని తోటి ఉద్యోగులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.

కౌటాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం రక్షాబంధన్‌ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తమ్ముడికి అక్కయ్యలు, అన్నయ్యలకు చెల్లెళ్లు రాఖీలు కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించి బహుమతులు తీసుకున్నారు.



చింతలమానెపల్లిలో అన్నయ్యకు రాఖీ కడుతున్న చెల్లెలు



రెబ్బెన: గోలేటి సీహెచ్‌పీలో తోటి ఉద్యోగులకు రాఖీలు కడుతున్న మహిళా ఉద్యోగులు

విశ్వాసానికి.. రాఖీ

కౌటాల: రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని తమ పెంపుడు శునకానికి రాఖీ కట్టి బాలిక దానిపై అభిమానాన్ని చాటుకుంది. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కామ్రె నారాయణ కుమార్తె సహజ ఇంట్లో ఉన్న పెంపుడు శునకానికి ఆప్యాయంగా తిలకం దిద్ది, రాఖీ కట్టి, స్వీట్‌ తినిపించి, మంగళహారతులిచ్చి ఆశీర్వదించింది.



శునకానికి రాఖీ కడుతున్న బాలిక



దహెగాం: కేజీబీవీలో..



పెంచికల్‌పేట్‌: వేడుకల్లో పాల్గొన్న సీఐ



కాగజ్‌నగర్‌టౌన్‌: రాఖీ కట్టి స్వీట్‌ తినిపిస్తున్న చిన్నారి



బెజ్జూర్‌: రాఖీ కడుతున్న అక్కయ్య



సిర్పూర్‌(టి): అన్నాదమ్ముళ్లకు రాఖీలు కడుతున్న అక్కాచెల్లెళ్లు



ఆసిఫాబాద్‌: ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో..



పెంచికల్‌పేట్‌: జెండా ఆవిష్కరిస్తున్న ఆదివాసీలు



దహెగాం: జెండా ఎగురవేస్తున్న నాయకులు



కెరమెరి: నృత్యం చేస్తున్న బాలికలు



లింగాపూర్‌ మండలంలో..



బెజ్జూర్‌లో..



రెబ్బెనలో..

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

దహెగాం: మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ, జైసేవా జెండాలు ఎగురవేశారు. ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాడిన కుమురంభీం స్ఫూర్తితో హక్కులు సాధించుకోవాలన్నారు. ఆదివాసీ చట్టాలను అమలు చేయాలన్నారు. ఆదివాసీ సంఘం నాయకులు బక్కన్న, శంకర్‌, నల్లి దామోదర్‌, రమేశ్‌, దూల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్‌: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లెడ, కమ్మర్‌గాం, పోతెపల్లి గ్రామాల్లో కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. హక్కుల సాధనకు ఆదివాసీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పెంచికల్‌పేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాగజ్‌నగర్‌రూరల్‌ సీఐ కుమారస్వామి, ఎస్సై అనిల్‌కుమార్‌, రాజ్‌గోండ్‌ సేవా సమితి సర్‌మేడి పార్వెటి ప్రభాకర్‌, గొండ్వాన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మధుకర్‌ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు జోడేఘాట్‌కు వెళ్లి కుమురం భీం విగ్రహానికి నివాళి అర్పించారు. భీం సమాధికి పూలమాల వేశారు. హట్టి బేస్‌ క్యాంపు నుంచి కెరమెరిలోని ఆదివాసీ భవన్‌ వరకు సంప్రదాయబద్ధంగా డోలు సన్నాయి వాయిస్తూ ర్యాలీ నిర్వహించారు. రాజ్‌గోండ్‌ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు పాల్గొన్నారు.

లింగాపూర్‌: మండలంలోని గ్రామాల్లో శనివారం ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగు పటేల్‌, మధు, భుజంగ్‌రావ్‌, ఆత్రం అనిల్‌కుమార్‌, శేషునారాయణ పాల్గొన్నారు.

రెబ్బెన: మండలంలోని ఆదివాసీలు శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రెబ్బెన ప్రభుత్వ జూనియర్‌ కళాశాల సమీపంలో ఉన్న భీమన్న ఇల్లారి వద్ద మండలంలోని ఆదివాసీలు భీమన్న జెండాను ఎగురవేశారు. ఆదివాసీ నాయకులు ఎర్గటి సుధాకర్‌, దుర్గం తిరుపతి, రాష్ట్ర కోలావార్‌ సేవా సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌, గౌరవ అధ్యక్షుడు టేకం భీమయ్య, ఎస్సై చంద్రశేఖర్‌, బుర్స పోషమల్లు, ఎర్గటి సంతోష్‌, శంకర్‌, భీమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్‌(టి): మండలకేంద్రంలోని కుమురంభీం విగ్రహానికి ఆదివాసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. చీలపెల్లి, మేడిపల్లి, భూపాలపట్నం, చింతకుంట, అచ్చెల్లి, వేంపల్లి తదితర గ్రామాల్లో ఆదివాసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

బెజ్జూర్‌: మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఆదివాసీ జెండాలు ఎగురవేసి కుమురంభీం చిత్రపటాలకు నివాళులర్పించారు. మండల కేంద్రంలో భాజా భజంత్రీలతో ర్యాలీ నిర్వహించారు.

కౌటాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివాసీలు శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కుమురం భీం కమ్యూనిటీ భవనం ఎదుట మన్నెవార్‌ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు జెండా ఎగురవేశారు.

ఘనంగా యజ్ఞోపవిత ధారణ



యజ్ఞోపవిత ధారణ చేస్తున్న భక్తులు

కాగజ్‌నగర్‌టౌన్‌: రాఖీ పండుగ, జంధ్యాల పౌర్ణమి సందర్భంగా కాగజ్‌నగర్‌ పట్టణంలోని పద్మశాలీ భవనంలో సామూహిక యజ్ఞోపవిత ధారణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, మార్కండేయ పూజ, గాయత్రి హోమం, అభిషేకం, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలీ కులస్తులు సామూహికంగా యజ్ఞోపవితధారణ చేశారు. సదానందం, మల్లయ్య, నాగేశ్వర్‌రావు, వెంకన్న, మల్లయ్య, శంకర్‌, కనకయ్య, చంద్రయ్య, గురవయ్య, బుచ్చయ్య, రాజన్న, వెంకటేశం పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్‌: శ్రావణ జంధ్యాల పౌర్ణిమ పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్‌ హనుమాన్‌ ఆలయం, బ్రాహ్మణవాడ కేశవనాథస్వామి ఆలయంలో భక్తులు సామూహిక యజ్ఞోపవితధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. అర్చకులు శిరీష్‌ శర్మ, నరేశ్‌శర్మల ఆధ్వర్యంలో గణపతిపూజ, కల్పగణపతిపూజ, అమ్మవారికి అభిషేకం, సామూహిక యజ్ఞోపవితధారణ చేశారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. జంధ్యాల పౌర్ణిమ పురస్కరించుకొని సందీప్‌నగర్‌ శివాలయం, మార్కండేయ ఆలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.